డా. ఏఎస్‌రావు డాక్యుమెంటరీకి ఉత్తమ బయోపిక్ ఫిలిం అవార్డు


సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక ప్రతినిధులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు చిత్రానికి ఉత్తమ బయోపిక్ ఫిలిం అవార్డు (తెలుగు) రంగానికి వచ్చినట్లు డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక హైదరాబాద్ అధ్యక్షుడు గొడుగు యాదగిరిరావు, కార్యదర్శి పీబీ చారి తెలిపారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. యువతలో శాస్త్రీయ విధానాన్ని పెంపొందించడానికి తమ సంస్థ ఎంతగానో కృషిచేస్తోందని అన్నారు. ఏఎస్‌రావు జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయనపై తీసిన డాక్యుమెంటరీకి ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు. – దాశరథి ఫిలిం సొసైటీ సమర్పణలో యూహెచ్ రఘురామ చంద్ర దర్శకత్వం, బీడీఎల్ సత్యనారాయణ ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్‌గా డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక నిర్మాణంలో ఈ చిత్రం రూపొందిందని తెలిపారు. ఈనెల 17వ తేదీన ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రతినిధులు జయప్రకాష్, శ్రీమన్నారాయణ, సంధానకర్త భూపతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్, ఐపీఎస్‌ల ప్రోగ్రెస్ రిపోర్టును ప్రజలకు అందుబాటులో ఉంచాలి

బీఎల్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దండి వెంకట్



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఐఏఎస్, ఐపీఎస్‌ల ప్రోగ్రెస్ రిపోర్టు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయ మాట్లాడారు. తెలంగాణలో 10మంది ఐఏఎస్‌ల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వస్తున్న కథనాలు ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి అసంతృప్తి నిజమే అయితే యావత్ తెలంగాణ ప్రజల అసంతృప్తిగా భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో చెల్లిస్తున్న నిధుల నుంచే అధికారులు వేతనాలు పొందుతున్నందున వారి పనితీరును ప్రజలకు తెలియజేయాలని కోరారు. అంతేకాకుండా ఐపీఎస్ అధికారులు సైతం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసుల వివరాలను పరిశీలించి ప్రజలు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు నల్లా సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రద్దు చేయకపోతే బీసీలకు భవిష్యత్ లేదు

డీబీపీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్

కాచిగూడ: ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయకపోతే బీసీలకు భవిష్యత్ లేదని దళిత బహుజన పార్టీ(డీబీపీ) జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. సోమవారం నారాయణగూడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో రెండు శాతం లేని ఓసీ కులాల్లోని పేదల కోసం ఈడబ్ల్యూఎస్ పేరుతో పార్లమెంట్‌లో బీజేపీ, కాంగ్రెస్, ఎన్‌డీఏ, యూపీఏ కుట్రలు చేసి ఈ చట్టం చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన వివిధ అడ్మిషన్లల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో జరిగిన రిక్రూట్‌మెంట్‌లలో పోలీస్, ఎక్సైజ్, డీఎస్‌సీ, తెలంగాణ పబ్లిక్ కమిషన్ గ్రూప్ ఉద్యోగాల్లో బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల ప్రకారమే కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డైరెక్షన్‌లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల అమలు వేగవంతం చేసిందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తమిళనాడు, బిహార్ వంటి రాష్ట్రాలలో అమలు చేయడం లేదన్నారు. బీసీ ప్రజాప్రతినిధులు పాలేరు తనం చేయకుండా.. బీసీల పక్షాన గళం వినిపించాలని పిలుపునిచ్చారు.

ఎప్పుడు నేలకూలుతాయో..?

• ప్రమాదకరంగా మారిన చెట్లు • పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు


ఎన్టీఆర్ స్టేడియం పక్కన 31 ఎల్ఐసీ కాలనీరోడ్డులో ఓ ఇంటి గోడపై ఒరిగిన భారీ చెట్టు

ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ పరిధిలో భారీ చెటోౖటలు ప్రమాదకరంగా మారాయి. తరచూ ఏదో ఒక ప్రాంతంలో చెట్లు నేలకూలుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ చెటోౖటలు ఒక వైపు ఒరిగి ఎప్పుడు నేలకూలుతాయోనని భయం స్థానికుల్లో నెలకొంది. ఈ విషయంపై జీహెచ్ఎంసీ, శానిటేషన్, డీఆర్ఎఫ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరగకముందే స్థానిక ఎమ్మెల్యేలు, డివిజన్ల కార్పొరేటర్లు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


చిక్కడపల్లి వివేక్‌నగర్‌బస్తీలో నేలకూలడానికి సిద్ధంగా చెట్టు

చిక్కడపల్లి: ముషీరాబాద్ నియోజవర్గంలోని ఎన్టీఆర్ స్టేడియం పక్కన ఉన్న ఎల్ఐసీకాలనీలోని ఓ ఇంటిగోడపై 45 సంవత్సరాల వయస్సు ఉన్న భారీ చెట్టుం గోడకు ఒరిగి అగింది. ఏ క్షణాన ఎవరి మీద పడుతుందోనని భయాందోళకు గురవుతున్నారు. గత 15ను రోజుల నుంచి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేరు. ఇక్కడి రోడ్డులో వేళ్లే వాహనాదారులు ఏ క్షణాన చెట్టు నేలకూలుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

◆ గాంధీనగర్ డివిజన్‌లోని చిక్కడపల్లి, వివేక్‌నగర్ బస్తీలోని భారీ చెట్టుం కూలడానికి సిద్ధంగా ఉంది. శ్రీఆంజనేయస్వామి దేవాలయం, పోలీస్‌స్టేషన్ ప్రశాంత్ బైక్ మెకానిక్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో రెండు భారీ చెటోౖటలు ఓ వైపు ఒరిగిపోయాయి. దీంతో గానసభ, నగర గ్రంథాలయం, పీఅండ్‌టీ కాలనీ, హనుమాన్ దేవాలయం, అశోక్‌నగర్‌లలో కొమ్మలు విరిగిపడి రాత్రింబవళ్లు విద్యుత్‌కు అంతరాయం కలగడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు.

◆ చెట్ల కొమ్మలు కూడా ఏపుగా పెరిగి విద్యుత్ వైర్లకు తగడంతో షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో కరెంట్ చీటికిమాటికి పోవడంతో ఇంటి సామగ్రి కాలిపోవడం ప్రజలు నష్టాల పాలయ్యారు. హార్టికల్చర్, విద్యుత్, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రమాదకరంగా ఉన్న చెట్లు, వాటి కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రమాదం నుంచి కాపాడాలి



ఎల్ఐసీకాలనీలోని మా ఇంటి గోడపై భారీ చెట్టు ఒరిగింది. 45 ఏళ్లుగా ఇలాగే ఉంది. అది ఎప్పుడు పడిపోతుందోననే భయం ఉంది. 15 రోజుల క్రితం ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అదే విధంగా కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న చెట్లను కూడా తొలగించాలి.

– డాక్టర్ పి.నాగభూషణం ఎల్ఐసీ కాలనీవాసి

తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం..



గాంధీనగర్ డివిజన్‌లో ప్రమాదకరంగా మారిన వృక్షాలను తొలగించేందుకు హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి తొలగిస్తాం. ప్రమాదకరంగా కూలేందుకు సిద్ధంగా ఉన్న భారీ చెటోౖటలను కూడా వేంటనే తొలగిస్తాం. విద్యుత్ తీగలకు తగులుతున్న కొమ్మలను తొలగిస్తాం. వీధి దీపాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగిస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకుంటాం.

– పావని, గాంధీనగర్ కార్పొరేటర్

మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేనారెడ్డికి ఆహ్వానం

26న 'అందరివాడు హన్మంతన్న'పుస్తకావిష్కరణ


ఇంద్రసేనారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న వీహెచ్

నల్లకుంట: ప్రముఖ రచయిత కంభాలపల్లి కృష్ణ రచించిన మాజీ ఎంపీ వి. హనుమంత రావు (వీహెచ్) బయోపిక్ 'అందరివాడు హన్మంతన్న'పుస్తకావిష్కరణ ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్నారు. మాజీ దౌత్యవేత్త, మాజీ కేంద్ర మంత్రి, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యురాలు మీరా కుమారి ఈ ఆంగ్ల అనువాద పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని వీహెచ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్. ఇంద్రసేనా రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిసిన వీహెచ్ ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పుస్తకావిష్కరణ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. కాగా వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా వీల్ చైర్‌కే పరిమితమైన తాను ఈ కార్యక్రమానికి హాజరు కాలేనని, వర్చువల్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చూస్తానని ఇంద్రసేనా రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు జీవులకు కేరాఫ్ చిరునామ హనుమంతన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్. హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్‌గా బానోతు రాజునాయక్



చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బానోతు రాజునాయక్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటమే తన ధ్యేయమని అన్నారు. ఏదైన సమస్య ఉంటే డయల్ 100కు లేదా ఫోన్ నం.87126 60160కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సీతయ్యను ఎస్‌బీకి బదిలీ చేశారు.


పేదలను ఇబ్బందులకు గురిచేయడం తగదు

• నేడు మూసీ పరీవాహక ప్రాంతాలను పరిశీలిస్తాం
• బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా. గౌతంరావు


మావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్

కాచిగూడ: మూసీనది ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు ఆరోపించారు. సోమవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మంగళవారం సాయంత్రం 3గంటలకు రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్‌లోని తులసీరాంనగర్, లంక బస్తీ నుంచి మూసీనది పరీవాహక ప్రాంతాన్ని పర్యవేక్షిస్తామన్నారు. మూసీ బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రామారావు పాటిల్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు. మూసీ తీరంలో ఉన్న నిరుపేద బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్ వై.అమృత, శ్యామ్‌రాజ్, ఎ.అజయ్‌కుమార్, కన్నె రమేష్ యాదవ్, రవీందర్‌గౌడ్, కేసరి నర్సింగ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు పద్యాలను పరిరక్షించుకోవాలి



చిక్కడపల్లి: తెలుగు పద్యాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర రవాణాశాఖ పూర్వ కమిషనర్ సీఎల్ఎన్ గాంధీ అన్నారు. ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్యనాటకోత్సవాలలో భాగంగా సోమవారం మయసభ, శయన దృశ్య నాటక ప్రదర్శన ప్రేక్షక రంజకంగా సాగింది. పురుషోత్తమాచార్యులు శ్రీకృష్ణుడిగా, ఎస్.రామారావు దుర్యోధనుడిగా, భాగిశాస్త్రి అర్జునుడిగా నటించి ప్రదర్శనను రక్తికట్టించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు హనుమంతరావు, దైవజ్ఞశర్మ, భాస్కర్‌రావు, సాంబశివరావు, లోకం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలి



జెడ్‌సీ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్

ముషీరాబాద్: బాపూజీనగర్‌లోని శ్మశానవాటికలో కనీస సౌకర్యాలు కల్పించాలని ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం సికింద్రాబాద్ జెడ్‌సీ రవి కిరణ్‌ను కలిసి ఆమె వినతి పత్రాన్ని అందజేశారు. శ్మశానవాటిక ముందు వాహనాల పార్కింగ్‌తో ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. శ్మశానవాటికలో పరిశుభ్రత లోపించి చెత్తా చెదారం మొత్తం నిండుకుపోయిందని ఫిర్యాదు చేశారు. గ్రేవ్‌యార్డ్ డంపింగ్‌యార్డుగా మారిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జెడ్‌సీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే



జీహెచ్ఎంసీ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె.ఇలంబర్తిని సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అంబర్‌పేట నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ఆయన కమిషనర్‌తో చర్చించారు. – అంబర్‌పేట

నేడు జిల్లా కలెక్టరేట్ ముట్టడి

కాచిగూడ: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఈనెల 22వ తేదీన మంగళవారం వందలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు బర్కత్‌పుర చౌరస్తా నుంచి లక్డీకాపూల్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ ఉంటుందన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సన్మానం

నల్లకుంట: నల్లకుంట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి, సిండికేట్ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన కర్ర శ్రీనివాస్‌కు నల్లకుంట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు సోమవారం ఓ హోటల్‌లో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి సంగీత పాఠశాల ప్రిన్సిపాల్, పంచశత వీణా గానరత్న పోపూరి శ్రీనివాస శర్మ తదితరులు ఆయనను శాలువాతో సన్మానించారు. అలాగే ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీతోనే దేశ సమగ్రత సాధ్యం

కవాడిగూడ: బీజేపీతోనే దేశ సమగ్రత, సమైక్యత సాధ్యమని ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్ హారియా పేర్కొన్నారు. సోమవారం కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీతో కలిసి కవాడిగూడ డివిజన్‌లోని పలు దళిత బస్తీలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్, క్రాంతి కిరణ్, అశోక్, వెంకటేష్, ఎంపీ మహేందర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నాలాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాచిగూడ: రత్నానగర్ వద్ద హుస్సేన్‌సాగర్ నాలాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. ఈ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రత్నానగర్ వద్ద నాలాలో మృతదేహం ఉండటంతో స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ దొంగ రిమాండ్

కాచిగూడ: ఓ బైక్ దొంగను కాచిగూడ పోలీసులు సోమవారం రిమాండ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పార్కింగ్ చేసిన బైక్‌లను వేణు (26) దొంగతనం చేస్తుంటాడు. అతడి వద్ద నుంచి 4 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన బీసీ నేతలు

కాచిగూడ: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగణనలో బీసీలకు సరైన న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు రాజేందర్, భూపేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణ శిబిరానికి మంచి స్పందన

కాచిగూడ: ఆత్మరక్షణ కోసమే కాదు.. ఆరోగ్యానికి 'కరాటే'చక్కటి సాధనంగా ఉపకరిస్తుందని హెల్త్ లీగ్ జనరల్ సెక్రటరీ కెప్టెన్ శాంతి స్వరూప్ లిల్లే అన్నారు. డెకాథ్లాన్ సికింద్రాబాద్, జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నాయక్ కరాటే, సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే ఆధ్వర్యంలో కాచిగూడలోని హెల్త్‌లీగ్ సెంటర్ మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్‌లో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. 220 మంది మహిళలు పాల్గొన్న ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు దామోదర్ నాయక్, కృష్ణ, నవీన్ నాయక్, సిద్దార్థ్ షా, రచన షా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్టు తొలగింపు


ఫిర్యాదు చేసిన కొద్ది సేపటికే చెట్టును తొలగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్‌లోని రాంనగర్ మీసేవా కేంద్రం ముందు ఫుట్‌పాత్‌పై ఉన్న ఓ భారీ వృక్షం పూర్తిగా వంగి ప్రమాదకరంగా మారింది. రాకపోకలకు వంగిన చెట్టుద్వారా తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పాటు ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. ఈ విషయంపై స్థానికులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన స్పందించకపోవడంతో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన ఆ చెట్టును పరిశీలించి సంబంధిత హార్టికల్చర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తమ సిబ్బందితో వచ్చి చెట్టును తొలగించారు. దీంతో స్థానికులు అధికారులు, ముఠా జైసింహకు కృతజ్ఞతలు తెలియజేశారు.

11మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ కాకతీయ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో 11 మందికి రూ.3.98 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, మురళీ, ఇంద్రసేనారెడ్డి, జ్ఞానేశ్వర్‌గౌడ్, గోక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


బాగ్‌లింగంపల్లిలో డ్రైనేజీ మరమ్మతు చేయిస్తున్న కార్పొరేటర్ రవిచారి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషిచేస్తానని రాంనగర్ కార్పొరేటర్ కె. రవిచారి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో వాటర్ వర్క్స్ 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా డ్రైనేజీ మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం మోహన్‌రావు, మేనేజర్ జ్యోతిర్మయి, వాటర్‌వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ డివిజన్ డీఎస్పీ నూతన కమిటీ

కవాడిగూడ: ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) కవాడిగూడ డివిజన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కవాడిగూడ డివిజన్ పార్టీ కన్వీనర్‌గా నిమ్మల మనోజ్ కుమార్, కోకన్వీనర్‌గా గట్ల శ్రీధర్, శేఖపురం శ్రావణ్, కోశాధికారిగా గున్నాల సాయికుమార్, కమిటీ సభ్యులుగా కె. మురళీకృష్ణ తదితరులను ఎన్నుకున్నట్లు పార్టీ ఇన్‌చార్జి సంతోష్ మహారాజ్ తెలిపారు.

తెలంగాణ బీజేపీ సంస్థాగత ఎన్నికల కోరిటర్నింగ్ అధికారిగా గీతామూర్తి

కాచిగూడ: బీజేపీ సంస్థాగత తెలంగాణ ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.గీతామూర్తి నియమితులయ్యారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికలపై జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. తెలంగాణతో పాటు దేశంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ కేంద్ర నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో లైటింగ్ ఏర్పాటు చేయండి

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అధ్వానంగా తయారైన లైటింగ్ సిస్టంను వెంటనే పునరుద్ధరించాలని బీఆర్ఎస్ యువజన విభాగం నేత ముఠా జైసింహ కోరారు. సోమవారం షటిల్ క్రీడాకారులతో కలిసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ సుమారు 200 మంది క్రీడాకారులు షెడ్యూల్ ఆడతారని అన్నారు. వారందరూ నెలకు రూ.500 జీహెచ్ఎంసీకి ఫీజు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇదే ఇండోర్ స్టేడియంలో జిమ్, క్యారం బోర్డు, కరాటే, యోగా తదితర క్రీడలు ఉన్నప్పటికీ అవి ఇంత వరకు ప్రారంభం కాలేదన్నారు. ఇండోర్ స్టేడియంలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

లో ప్రెషర్, కలుషిత నీటి సరఫరా సమస్యను పరిష్కరించండి

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లో ప్రెషర్, కలుషిత నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని వాటర్‌వర్క్స్ జీఎం రామకృష్ణను కార్పొరేటర్ పావని కోరారు. సోమవారం వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జీఎంకు సమస్యను ఆమె వివరించారు. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, వాటర్ వర్క్స్ డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.